# దొంగతనాలను నివారించడానికి కొన్ని ముఖ్య జాగ్రత్తలు

దొంగలు పలు రకాలుగా దొంగతనాలు చేస్తుంటారు. వీటిల్లో ముఖ్యంగా మోటారు సైకిళ్ళ దొంగతనాలు, ఎ.టి.యం.ల వద్ద దొంగతనాలు, ఆటోలో దొంగతనాలు, రద్దీప్రదేశాలలో బ్యాగ్ జిప్ తెరవడం, కత్తిరించడం మరియు ఇళ్ళ దొంగతనాలు జరుగుటకు అవకాశం ఉంటుంది. ఇటువంటి దొంగతనాలు జరగటానికి మనం చేసే చిన్న చిన్న పొరపాట్లే కారణం. అనగా వాహనదారులు తమ వాహనం యొక్క తాళాన్ని దానికే ఉంచి పక్కకు వెళ్ళడం, అరిగిపోయిన తాళాలను వాడటం, రాత్రిపూట భద్రతలేని ప్రదేశాలలో పార్కింగ్ చేయడం. ఎ.టి.యంల వద్ద అందరూ చూసేవిధంగా నగదును తీసుకోవడం, మరియు ప్రక్కవారు ఎలాంటి వారో తెలుసుకోకుండా వారి సహాయం కోరడం మరియు రాత్రి సమయంలో ఇంటి తలుపులను తెరచి పడుకోవడం, అందరికి తెలిసేవిధంగా విలువైన వస్తువులను ఇంటిలో ఉంచడం వంటి చిన్న చిన్న పొరపాట్లు దొంగలకు వరంగా మారుతుంది. ఇటువంటి వాటిల్లో ప్రజలు కొన్ని చిన్న చిన్న జాగ్రత్తలను తీసుకోవడం వలన చాలా వరకు దొంగతనాలు తగ్గుతాయి.

## క్రొత్త దొంగతనాలు జాగ్రత్తలు

1) ముఖ్యంగా షాపులు మరియు బ్యాంకులు వద్ద మీ దృష్టిని మరల్చి దొంగతనములు చేసే ముఠాలు ఉన్నాయి జాగ్రత్త. ఏదైనా పౌడర్‌ను మీ మీద చల్లి దురద పుట్టించడం ద్వారా, ఏవైనా నోట్లు మీ ముందుకు పడవేసి మీవంటూ చెప్పడం ద్వారా, వాహనములతో యాక్సిడెంట్ చేసి మీతో గొడవపెట్టుకోవడం ద్వారా, మీ వాహనం పంక్చరు అయిందని చెప్పి మీ దృష్టిని మరల్చేప్రయత్నం చేస్తారు. కాబట్టి తగు జాగ్రత్త వహించండి.

2) మేము మీ ప్రక్క ఇంటిలోనే ఉంటామని ప్రక్కింటి గోడమీదనుంచి మీ మెడలో ఉన్న హారం మా అమ్మకు నచ్చిందంట అలాంటిదే మా అమ్మ కూడా చేయించమంటున్నారు అని సుమారు 20 - 25 సంవత్సరాలు వయస్సుగల యువకులు ఒక్క సారి ఇవ్వండి చూచి ఇస్తాను. అని తీసుకుని ఉడాయిస్తారు జాగ్రత్త.

3) మేము మీ ప్రక్క ఇంటిలోనే ఉంటామని ప్రక్కింటి గోడమీదనుంచి మానాన్నగారు 2000 రూపాయలకు చిల్లరు తీసుకు రావడానికి బ్యాంకుకు వెళ్ళుచున్నారని లేకపోతే మాఇంట్లో 2000 రూపాయల చిల్లర ఉంది కావాల అని మీ దగ్గర ఉన్న 2000 రూపాయల నోట్లు ఇస్తే చిల్లర తెస్తానని మీదగ్గర డబ్బులు తీసుకుని ఉడాయిస్తారు.

4) బ్యాంకుల వద్ద మీసేవా కేంద్రాల వద్ద మీరు డిపాజిట్ చేయుటకు తెచ్చిన నగదుని నేరస్తులు తాము బ్యాంక్, మీసేవా కేంద్ర సిబ్బందినని చెప్పి మోసపు మాటలు చెప్పి మీకు లాభం కలిగించేలా చేస్తానని నమ్మించి మీ డబ్బులు తీసుకుని పారిపోతారు జాగ్రత్త.

**(మిగతా.... 2వ పేజిలో...)**

5) బ్యాంకుల నుండి మాట్లాడుచున్నట్లు నమ్మించి మీ యొక్క డెబిట్, క్రెడిట్ కార్డుల పిన్ నెంబర్ ఆధార్ నెంబరు, సి.వి.వి. నెంబర్లను అడుగుతారు. అదే విధంగా ఓ.టి.పి. నెంబర్లను అడుగుతారు. మీరు ఆ నెంబర్లను చెపితే మీ ఎకౌంట్ ద్వారా వస్తువులుగాని లేదా మీ డబ్బులు తీసేసుకుంటారు. ఎవరు ఎవరికి మీ ఎకౌంట్ వివరాలు ఇవ్వవద్దు ఏ బ్యాంకు అధికారులు మీ ఎకౌంట్ వివరాలు అడగరు. జాగ్రత్త వహించండి. 100 ఫోన్ చేసి తెలియచేయండి.

6) షాపింగ్ మాల్స్, అపార్ట్‌మెంట్స్, చిన్న పెద్ద దుకాణాలలో సి.సి.కెమేరాలు ఏర్పాటు చేసుకోగలరు. రాత్రి వేళల్లో సి.సి.కెమేరాలు ఆన్ చేయడం మరిచిపోవద్దు.

7) ఏ.టి.యం సెంటర్లలో డబ్బులు డ్రా చేసేటప్పుడు అపరిచితులు సహాయం తీసుకోకండి.తద్వారా మీ ఏ.టి.యం.కార్డును మార్చి మీ కార్డు స్థానంలో నకిలీ కార్డులు మీకు ఇచ్చి మీ నగదును కాజేయవచ్చు.

8) మీ ఏ.టి.యం కార్డు పోగొట్టుకున్నా లేదా మీ అకౌంట్ నుండి నగదు విత్‌డ్రా అయినట్లు మెసేజ్ రాగానే హెల్ప్‌లైన్ సహాయంతో గాని లేదా మీ బ్యాంక్ బ్రాంచి ద్వారాగాని అకౌంట్‌ను తక్షణమే బ్లాక్ చేయించుకోండి.

9) మీవద్ద ఉన్న విలువైన ఆభరణములపై మరియు వస్తువులపై తగుజాగ్రత్తలు తీసుకుని భద్రపరుచుకోవాలి.

10) అపరిచిత వ్యక్తులు ఇచ్చిన తినుబండారాలను మరియు పానియాలను తీసుకొనవద్దు. వారు ఇచ్చిన పదార్ధాలలో మత్తుమందును కలపి మీరు స్పృహకోల్పోయిన సమయంలో మీ వద్ద ఉన్న విలువైన వస్తువులను దొంగిలిస్తారు జాగ్రత్త.

11) ఇంటికి తాళం వేసి ఊరు కాని తీర్ధయాత్రలకు వెళ్ళే సమయంలో మీ ఇంటి చుట్టుప్రక్కల వారికి, మరియు ఆ ఏరియాకు సంబంధించిన పోలీసు స్టేషన్ వారికి తప్పని సరిగా తెలియపరచవలెను.

12) వీలైనంత వరకు డెలివరీ బాయ్స్‌లుగా గాని, రిప్రజెన్‌టేటివ్‌గా గాని వచ్చే వారి యొక్క గుర్తింపును పక్కాగా నిర్ధారించుకున్న తరువాత మాత్రమే వారిని అనుమతించాలి. రాత్రి సమయంలో అనవసరమైన శబ్ధములు, లేదా మీ దృష్టిని ఆకర్షించే విధంగా సందర్భాలను సృష్టించడం, లేదా ఎవరో చిన్నపిల్లలు ఏడుస్తునట్లు, ఇతరులు మీ ఇంటిముందు గొడవపడుతున్నట్లు చేసి, మీ దృష్టిమరల్చి దొంగతనాలు చేస్తుంటారు. కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోండి.

13) ఒంటరిగా మహిళలు, వృద్దులు ఉన్న ఇళ్ళను గమనించి కొంతమంది భర్త భార్య లాగా వచ్చి ఇల్లు ఏమైనా అద్దెకు దొరుకుతుందా అంటూ ఇంటిలోనికి ప్రవేసించి కళ్ళలో కారం కొట్టి గాని లేదా ఏదైనా అఘాయిత్యం చేయడానికి ప్రయత్నించడం (లేదా) ఇంట్లోని విలువైన వస్తువులను అపహరించడం జరుగుతుంది కాబట్టి ఇంటికి వచ్చిన వ్యక్తి యొక్క వివరములు పూర్తిగా గుర్తించి నప్పుడు మాత్రమే ఇంటి తలుపులు తీయ్యవలెనని విజ్ఞప్తి.

14) పోలీసు వారిమని చెప్పి బ్యాగులు చెక్‌చేసే నెపంతో డబ్బు మరియు బంగారం కాజేసే నకిలీ పోలీసుల బారిన పడకుండా జాగ్రత్త వహించండి. ఏమాత్రం అనుమానం వచ్చినా 100కు ఫోన్ చేయ్యండి.

15) యూనిఫాం లేకుండా పోలీసులవలే అనుమానస్పదంగా ప్రవర్తించిన అటువంటి అపరిచిత వ్యక్తులపై సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు గాని లేదా డయల్ 100కు గాని ఫోన్ చేసి సమాచారం అందించండి లేదా మీ మొబైల్ ఫోన్‌లో గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్ళి **4Th** లయన్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుని అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని పొందుపరచండి. ఈ సమాచారంతో వారి వివరాలను సేకరించి తగుచర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**(మిగతా.... 3వ పేజిలో...)**

## వాహనదారులు తీసుకోవల్సిన జాగ్రత్తలు:-

1) ముఖ్యంగా వాహనదారులు తమ వాహనాలకు వీల్ లాక్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. దీని వలన దొంగ వాహనాన్ని దొంగిలించాలని ప్రయత్నించినా వీలుకాదు.
2) రాత్రిపూట తమ వాహనాలను వీలైనంత వరకూ మీ ఇంటిలో లేదా మీకు తెలిసిన వారి ఇంటిలో లాక్ వేసుకుని భద్రపరుచుకోవాలి.
3) వాహనాలకు తాళాలు వేయకుండా రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ వదిలి వెళ్ళరాదు.
4) రాత్రిపూట నిద్రపోయేముందు మోటారు సైకిళ్ళ యొక్క తాళాలు సరిగ్గా వేసామో లేదో ఒక్కసారి చూస్కోండి. మీ వాహనాలను సురక్షితమైన స్థలాలలో పార్కింగ్ చేసుకోవాలి.
5) అరిగిన తాళాలను వాడకండి. మీ వాహనాలకు లాకింగ్ సిస్టమ్‌ను ప్రతి సంవత్సరానికి ఒక్కసారి మార్చుకోవాలి.
6) ఈ మధ్యకాలంలో మీ స్మార్ట్‌ఫోన్లలో కొత్తగా ఆటోమెటిక్ సెక్యూరిటీ యాప్ వచ్చింది. దీనిని మీ స్మార్ట్‌ఫోన్‌లలో ఇన్‌స్టాల్ చేసుకుంటే మీ వాహన భద్రత మరింత పెరుగుతుంది.
7) ఆయిల్ లాకింగ్ సిస్టమ్‌ను మీ వాహనాలకు ఏర్పాటు చేసుకోవాలి. దీని వలన మీ వాహనం దొంగిలించిన తరువాత కొంతదూరం తరువాత ఆగిపోతుంది.
8) సి.సి.టీవి కెమేరాలు తప్పనిసరిగా మీ ఇంటి ప్రాంగణములో మరియు రోడ్డు కనపడే విధంగా ఉండేటట్లుగా చూస్కోండి. కొంచెం ఖర్చుతో కూడుకున్న పనిఅయిన దానికన్నా ఎంతో విలువైన మీ సామాగ్రిని దొంగలపాలు కాకుండా కాపాడుతుంది.

## ఏ.టి.యం.ల వద్ద తీసుకోవల్సిన జాగ్రత్తలు:-

1) ముఖ్యంగా మీ యొక్క ఏ.టి.యం. కార్డు పిన్ నెంబర్లను వేరొకరికి చెప్పకుండా మీరే మీపిన్ నెంబర్‌ను ఉపయోగించాలి. వీలైనంత వరకూ పిన్ నెంబర్లను మార్చుకోవాలి.
2) ఏ.టి.యం.లోనికి ప్రవేశించినపుడు చుట్టుప్రక్కల నిశితముగా గమనించవలెను. అక్కడ ఎవ్వరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించిన ఎడల వీలైనంత జాగ్రత్తగా ఉండాలి.
3) ఏ.టి.యం.లో నగదును తీసుకోవడం రానప్పుడు అందులో ఉండే సెక్యూరిటి సిబ్బంది వారి సహాయం పొందాలి. అంతేకాని తెలియని వ్యక్తులను అడిగి మోసపోవద్దు.
4) ఏ.టి.యం.లలో ప్రక్కవారి సహాయం తీసుకున్న సమయంలో వారు మీకు ఇచ్చే ఏ.టియం. కార్డు మీదా కాదా అనేది సూక్ష్మంగా గమనించాలి. ఎందుకనగా వారు కార్డు మార్చే అవకాశం ఉండచ్చు.
5) రాత్రి సమయాలలో వృద్ధులు మరియు మహిళలు ఏ.టి.యం.లో నగదును తీసుకోవడానికి ఒంటరిగా రాకూడదు.
6) మీ ఏ.టి.యం. కార్డు పోయినయెడల వెంటనే సంబంధిత బ్యాంక్‌ను సంప్రదించి మీ అకౌంటును బ్లాక్ చేయించుకోండి. దీని వలన మీ నగదు తస్కరింపబడదు.

## ఆటోలు, సిటీబస్సులలో మరియు రద్దీప్రదేశాలలో దొంగతనాల జరుగకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు:

దొంగలు ఎక్కువగా రద్దీ ప్రదేశాలలో మరియు ఆటోలలో, సిటీబస్సులలో మీకు తెలియకుండా మీ మనీ పర్సులను, మీ చేతి సంచుల నుండి మరియు మీ హ్యాండ్ బ్యాగ్‌లనుండి మీతోపాటు మీప్రక్కనే ప్రయాణం చేస్తు ఆడవారు చిన్న పిల్లలను ఎత్తుకుని తోటి ప్రయాణికులు లాగా నటిస్తూ మీ మనీపర్సులను, మీ చేతి సంచుల నుండి మరియు మీ హ్యాండ్ బ్యాగ్‌ల నుండి నగదు మరియు బంగారు వస్తువులను మీకు తెలియకుండా మీ బ్యాగ్‌ల నుండి ఎంతో చాకచక్యంగా దొంగిలిస్తారు. మీరు మీ విలువైన వస్తువులు పోయినట్లు ఇంటికి వెళ్ళిన తరువాత గాని మీకు తెలియదు. అటువంటి వారి పట్ల మీరు చాలా అప్రమత్తంగా ఉండి, మీ విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలి.

**(మిగతా.... 4వ పేజిలో...)**

## రాత్రి మరియు పగలు ఇంటిదొంగతనాల జరుగకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు:

1) మీ ఇంటి యొక్క తలుపులకు గొళ్ళాలను రాగి మరియు కాపర్ కాకుండా గట్టిగా ఉండే ఇనుముతో తయారు చేసిన వాటిని అమర్చుకొండి. అంతేకాకుండా మీ విలువైన వస్తువులను కిటికీలకు దూరంగా ఉండేటట్లు చూసుకోవాలి.

2) రాత్రిపూట తప్పనిసరిగా ఇంటి ముందు లైటు వెలిగిఉండేటట్లుగా చూసుకోవాలి.

3) మీరు ఇంటిని వదిలి ఊరు వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా ఇంట్లోని విలువైన వస్తువులను మీ లాకర్లో గాని లేదా ఏదైనా సురక్షిత ప్రదేశాలలో భద్రపరుచుకోండి మీరు ఎంతకాలం ఊరు వెళ్తారో దగ్గరలోని పోలీసు ఠాణాలో వివరాలు పొందుపరచండి.

4) సి.సి.టీవి కెమేరాలు తప్పనిసరిగా మీ ఇంటి ప్రాంగణములో ఉండేటట్లుగా చూస్కోండి. కొంచెం ఖర్చుతో కూడుకున్న పనిఅయిన దానికన్నా ఎంతో విలువైన మీ సామాగ్రిని దొంగల పాలు కాకుండా కాపాడుతుంది.

5) రాత్రిపూట నిద్రపోయేముందు తలుపులు సరిగ్గా వేశామో లేదో చూస్కోండి ఒక్కోసారి మన చిన్న అజాగ్రత్త మనకి చేటు చేస్తుంది.

6) మీ దగ్గరకు అద్దె ఇంటికోసం ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన ఎడల వారి పూర్తి వివరాలను తెలుసుకొండి మరియు ఆ వివరాలను మీ దగ్గరలోని పోలీసు ఠాణాలో ఇవ్వండి. పోలీసువారు వారి పూర్వాపరాలు పరిశీలించి ఆ వివరాలను మీకు తెలియజేస్తారు.

7) మీ ప్రాంతాలలో క్రొత్తగా ఎవ్వరైనా అనుమానంగా సంచరిస్తుంటే డయల్ 100కు ఫోన్ చేసి వారి వివరాలను తెలియజేయండి.

ఇటువంటి కొన్ని జాగ్రత్తలను తీసుకోవడం వలన మీ విలువైన వస్తువులు దొంగలబారిన పడకుండా కాపాడుకోవచ్చు.

ఈ మధ్యకాలంలో మీ స్మార్ట్‌ఫోన్లలో కొత్తగా ఆటోమెటిక్ సెక్యూరిటీ యాప్ వచ్చింది. దీనిని మీ స్మార్ట్‌ఫోన్‌లలో ఇన్‌స్టాల్ చేసుకుంటే మీ వాహన భద్రత మరింత పెరుగుతుంది. ఈ స్మార్ట్ సెక్యూరిటీ యాప్‌ను ఏర్పాటు చేసుకోవడం వలన ఎవరైనా మీ వాహనం తీయడానికి ప్రయత్నించినప్పుడు మీ స్మార్ట్‌ఫోన్‌లో ఎలర్ట్ మెసేజ్ వస్తుంది. తరువాత స్టార్ట్ చేసినపుడు ఫోన్ వస్తుంది. వెంటనే మీరు అప్రమత్తం అవ్వడం వలన దొంగతనాలను అరికట్టవచ్చు.

--xx--